తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
11 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :

## చిన్న వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ జనగం సంతోష్**

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వ్యాపరస్తులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు జనగం సంతోష్ అన్నారు. బుదవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ రావడం కారణంగా ప్రజలు ఆన్లైన్ వ్యాపారం వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. దీని కారణంగా చిన్న చిన్న వ్యాపారస్తులకు సరైన వ్యాపారం లేక వారు వ్యాపారంలో నష్ట పోవడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారిని వెంటనే ఆదుకోవాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రేడ్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.






## ఐలమ్మ పోరాటం అజరామరం

- **ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**
- **ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

**పాలకుర్తి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చాకలి ఐలమ్మ పోరాటం అజరామమని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డితో పాటు ఐలమ్మ వారసులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ ప్రాంతానికి ఐలమ్మ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు సేందుకు అమెరికా నుంచి ఇక్కడి వచ్చామని అన్నారు. ఆమె పుట్టిన గడ్డపై ఎమ్మెల్యేగా ఉండడం గర్వంగా ఉందన్నారు. ఐలమ్మ స్మారకార్థం ఎకరం స్థలం కెటాయిస్తామని హామీ ఇచ్చారు. ఐలమ్మ వర్గంతి, జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారింగా నిర్వహిస్తుందని అన్నారు. విస్నూరు దేశముఖ్ కు అగడాలకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి. ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతారావు, మొలుగూరి యాకయ్య, ఐలమ్మ వారసులు చిట్యాల జంపయ్య, చిట్యాల యాకయ్య, రమేష్, సంపత్, చిట్యాల మంజుల, చిట్యాల భారతమ్మ, పద్మ, భాగ్యలక్ష్మీ, చిట్యాల శ్వేత, మారం శ్రీనివాస్, పులి గణేష్, పెనుగొండ రమేష్, కత్తుల బిక్షపతి. తదితరులు ఉన్నారు.

## ములుగు జవాన్లకు సిపిఆర్‌పైన ఆరోగ్య అవగాహన

**ములుగు బ్యూరో,సెప్టెంబర్10 (జనం సాక్షి):** వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇంచెర్ల లోని సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ క్యాంపస్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీ పాలగిరి,ప్రముఖ కార్డియాలజిస్ట్ ప్రత్యేకంగా పాల్గొని గుండె సంబంధిత సమస్యలు మరియు ఆపదలో ఉన్నప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలను ఎలా కాపాడవచ్చో జవాన్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరంలో బెటాలియన్ సిబ్బందికి అదనంగా, హృదయ సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం మరియు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ, సైనిక సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ అత్యంత



ముఖ్యమైనది. అందుకే సమాజానికి సేవ చేస్తున్న వీరజవాన్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మెడికవర్ తరచుగా ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ మెడికల్ ఆఫీసర్ తారకేశ్వరి, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ ఏజిఎం హరినాథ్,మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ గుడ్లు తిని బాలింతకు తీవ్ర అస్వస్థత

- **అధికారుల నిర్లక్ష్యమే**
- **అధికారుల తనిఖీలు లేకపోవడమే ఇందుకు కారణమా?**
- **అంతా "మామూలే" కావచ్చనే విమర్శలు**

**మహాముత్తారం,సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలింత అంగన్వాడి కేంద్రంలోని గుడ్లు తిని తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మొదటిగా జిల్లా కేంద్రంలోని ఒక ప్రముఖ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్తితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రముఖ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. అధికారుల పర్యవేక్షణ తనిఖీలు లేవనే గుసగుసలు వినిపిస్తున్నాయి. పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలంటేనే తలిదండ్రులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ కూడా నామమాత్రపు తనిఖీలు చేసి గుప్పుచప్పుడు కాకుండా ఉన్నట్లు తెలుస్తుంది. గత శుక్రవారం ఓ అంగన్వాడి కేంద్రం గుడ్లు తిని నానా అవస్థలకు గురి అయినట్లు సమాచారం,బాలింతలకు కిషోరా పిల్లలకు అందించే పౌష్టికాహారం బలమృతం గుడ్లు పాలు తనిఖీ చేసిన తర్వాతే అందించాలని ప్రజలు కోరుతున్నారు.

### పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు
## సొంతింటి కళ సాకారం

- **విడుతల వారీగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు**
- **ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

వార్త మెయిన్ 7లో

### విద్యార్థులు బాగా చదువుకుని
## ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**గణపురం, సెప్టెంబర్ 10(జనం సాక్షి):** విద్యార్థులు తపనతో ముందుకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని, భావితరాలకు ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. బుధవారం గణపురం మండలం, గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాలపై అవగాహన, సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మమేకమై ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా, ఉదయం ఏమి తిన్నారు, ఆహారం బావుంటుందా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఆటలు ఆడుతున్నారా అంటూ ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, భోజన, పాఠశాల వాతావరణం, బోధన విధానాలను కలెక్టర్ సమీక్షించారు.



విద్యార్థుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రహరి నిర్మాణం, డ్యుయల్ డెస్కులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరచు గదులను పరిశీలించారు. వంట సామాన్లు భద్రపరచుకు ఇనుప కేజ్ ఏర్పాటు చేయడం బావుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఎస్ ఓ స్వప్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ వీరనారి చాకలి ఐలమ్మ నలబైయ్యవ వర్ధంతి వేడుకలు పట్టణంలోని బిజోన్, ఎజోన్, రజక సంఘాల నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజోన్ సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎ జోన్ సంఘం నాయకులు అమర వీరుల స్థూపం వద్ద ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రజకుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని, వ్యక్తిగత లోన్ లు మంజూరు చేయించాలని కోరారు. అలాగే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నడిగోట తిరుపతి, రామడుగు లక్ష్మణ్, పోగుల మల్లయ్య, రాజయ్య, రాంబాబు, నాగరాజు, కనకయ్య, సమ్మయ్య, రాములు హనుమంతు, గంగాధర్ సతీష్, మల్లికార్జున, బిక్షపతి, పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శిగా లావణ్య



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్10,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లాకు చెందిన బి .లావ ణ్యను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ చైర్మన్ శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. తెలంగాణ ఉద్య మకారుల ఆత్మగౌరం , సంక్షేమం కోసం కృషి చేయాలని ఆమెను ఆదేశిం చారు.కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషిచేయాలని, ఉద్యమ కారుల హక్కులకై పాటుపడాలని సూచించారు.

## అంత్యక్రియలకు హాజరైన హైకోర్టు న్యాయమూర్తి



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్10,(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు నివాసంలో పని చేసే ఉదయ్ అనే యువకుడు మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం మామడ మండలం నల్దుర్తి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అంత్యక్రియలకు హాజరయ్యారు. పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భౌతికకాయాన్ని చూసిన శ్రీహరి రావు, న్యాయమూర్తి శ్రీదేవి కన్నీటి పర్యంతమయ్యారు. తల్లిదండ్రులు లేని ఉదయ్ గత కొన్నేళ్లుగా తమ ఇంట్లో పని చేస్తూ కుటుంబ సభ్యుడిగా ఉన్నాడని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. అంత్యక్రియలకు గ్రామస్తులు బంధువులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో బుధవారం రజక సోదరులు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణలో నైజాం సర్కారును గడగడలాడించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె త్యాగాలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండపర్తి వెంకటేష్, కండె నరేష్, కొండపర్తి భీమయ్య, నవీన్, దాసరి మహేష్, అన్నారపు సత్తయ్య, చంద్రగిరి రాకేష్ పాల్గొన్నారు.

# రావణవద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తాం

- **రంగసాయిపేట దసరా సమితి సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు గుండు పూర్ణచందర్ దామెరకొండ కరుణాకర్**



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** రంగసాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో అక్టోబర్ 2వ తేదీ విజయదశమి పండుగ రోజున రావణ వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు.బుధవారం రోజున రంగసాయిపేట కాంక్ష కన్వెన్షన్ హాల్ నందు దసరా ఉత్సవ సమితి సమావేశము అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ రంగసాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో గత 42 సంవత్సరములుగా ఈ రావణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే అక్టోబర్ రెండవ తేదీ దసరా పండుగ రోజున రావణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలు పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ పరంగా ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేయడానికి గాను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండ సురేఖ మురళీధర్ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు జిల్లా కలెక్టర్, కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు అందరినీ కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని తెలియజేశారు.ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున నిర్వహించే ఈ రావణ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవ సమితి ప్రతినిధులందరూ కూడా విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని అన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్ రావు, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, వలుపదాసు రాజశేఖర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, కార్యదర్శులు కంచ రమేష్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, పస్తం బిక్షపతి, వంగరి శ్రీనివాస్, కత్తెరపల్లి వేణు, ముఖ్య సలహాదారులు బివి రామకృష్ణ ప్రసాద్, చిమ్మని చంద్రమౌళి, కమిటీ సభ్యులు బక్కి వంశీ, దేవునూరి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన కుమార్ పాల్గొన్నారు.


# పెద్దచెరువు కట్ట పనులు అడ్డుకున్న మనేది అవాస్తవం

- **ఎదుగుదలను ఓర్వలేకనే అర్థం లేని బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు**
- **ఏ నక్ష ప్రకారం రోడ్డు పనులు చేసిన అభ్యంతరం లేదు**



**శాయంపేట ,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ప్రజా ప్రతినిధుల ముసుగులో ఉండి మైలారం చెరువులో మట్టిని దొంగతనం చేసిన ఒక బీఆర్ఎస్ నాయకుడు, నాణ్యత లేని డ్రైనేజీ పనులు చేసి ప్రజల సొమ్ము దోచుకున్న మరొక నాయకుడు కాంగ్రెస్ నాయకుల పై బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ మండల నాయకుడు మసికే కుమారస్వామి అన్నారు. బుధవారం ఆయన చెరువు కట్టను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని, తాటాకు చప్పుళ్లకు బయపడేవాళ్ళు లేరని అన్నారు . చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రెట్టింపుగా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. విలువలతో కూడిన రాజకీయం చేయాలని హితవు పలికారు. చలివాగు పరివాహక ప్రాంతంలో దళితుల భూములను అక్రమంగా కాజేసి, దున్నుకుంటున్న హీన చరిత్ర మీదని మండిపడ్డారు. మైలారం దళిత బీఆర్ఎస్ నాయకులు వారి చేతిలో కీలుబొమ్మలుగా మారొద్దని మీకు చిత్తశుద్ధి ఉంటే గ్రామంలో ఏ పార్టీ నాయకులు దళిత భూములు ఆక్రమించిన వాటిని వెనక్కి తీసి దళితులకు పంచిపెట్టడానికి మేము సిద్ధం మీరు కూడా సిద్ధమా అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పథకాల కోసం వసూళ్లకు పాల్పడిన నీచపు నాయకులు మీరా మాకు చెప్పేది అని ధ్వజమెత్తారు. తొందర్లోనే మీ అవినీతి రాజకీయం గుట్టు బయట పెడతా అన్నారు . చెరువు కట్ట పనులు అడ్డుకున్నామని చేసే ప్రచారం అవాస్తవమని, ఏ నక్ష ప్రకారం పనులు చేసిన తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రజా సమస్యలపై గొంతెత్తితే స్వాగతిస్తామని, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి సాంబయ్య ,ఏనుగుల అశోక్ ,అరికెళ్ల సుధాకర్ ,మోత వెంకటేశ్వర్లు ,జక్కుల సంపత్, పల్లెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన కొండగట్టుకు చేరుకున్న కొత్తపెల్లి హనుమాన్ స్వాములు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన ముక్కెర మధుకర్ యాదవ్, వడ్లకొండ గణేష్ గౌడ్ ఇద్దరూ హనుమాన్ స్వాములు కొత్తపెల్లి నుండి కొండగట్టు వరకు గత మూడు రోజుల క్రితం కాలినడకన వెళ్లి మంగళవారం వరకు కొండగట్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగాహనుమాన్ స్వాములు ముక్కెర మధుకర్ యాదవ్, వడ్లకొండ గణేష్ గౌడ్ మాట్లాడుతూ గత 41 రోజులుగా హనుమాన్ మాల వేసి కొత్తపెల్లి గ్రామం లోని హన్ మాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి గత మూడు రోజుల క్రితం బయలుదేరి సుమారు 250 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి మంగళ వారం వరకు కొండగట్టు అంజన్న దేవాలయంకు చేరు కుని మాల విరమణ చేయడం జరిగింది అన్నారు. అనంతరం కొండ గట్టు అంజన్న ను దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది అన్నారు.

## గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన వీర వనిత ఐలమ్మ

**శాయంపేట ,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, చిందం రవి, నిమ్మల రమేష్, రాజ్ కుమార్, రాజు, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో సృజనాత్మక ను పెంపొందించాలి




## ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10(జనం సాక్షి):**ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో – ఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి పాఠశాలలో ఉపాధ్యాయలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రియేటివిటీ క్లబ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయలకు సైన్స్ మరియు పెయింటింగ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇంచార్జి(ఏసీజీఈ) మందుల శ్రీరాములు, క్రియేటివ్ క్లబ్ కో–ఆర్డినేటర్ మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ పర్వతగిరి గ్రామంలో ప్రథమ్ సంస్థ వాళ్ళు చక్కటి అవకాశాన్ని కల్పించి, విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైన్స్, ఆర్ట్ కార్యక్రమాలలో నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిం చారు. పిల్లలలో ఇలాంటి సైన్స్, ఆర్ట్స్ నైపుణ్యాలు వెలికి తీయాలి. మనకు కూడా ఇలాంటి శిక్షణలు అవసరం అని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సేవలు చేసి మంచి గుర్తింపు తెచ్చి అత్యుత్తమ స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందనలు తెలియజేసారు. మా పిల్లలలో ఉన్న కళలను మాకు చూపిస్తూ వారిలో సరికొత్త హంగులతో పిల్లలు మెరుగు పరుచుకుం టున్నారు, ఇలాంటి సృజనాత్మకతను కలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం కార్యక్రమాలు చేస్తున్న ప్రథమ్ సంస్థను పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలు అభినందించారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 358వ సారి బొద్దున సౌజన్య జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, నిచ్చకోలా గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఇమ్మానీయేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 10 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ గన్ను నరసింహులు తల్లి గన్ను జయమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ బుధవా రం మృతురాలి ఇంటికి వెళ్లి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షు డు సింగపురం నాగయ్య , నియోజకవర్గ సోషల్ మీడి యా కన్వీనర్ రడపక రాజ్ కుమార్,ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్,తిరు మలనాథ స్వామి దేవస్థాన మాజీ వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాల్మన్ రాజు, తాటికొండ సంపత్ , శేఖర్, ప్రతీష్ , జోగు రామచంద ర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ఆత్మకూర్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పరకాల మాజీ జెడ్పిటిసి సిలివేరు మొగిలి ప్రస్తుతం గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వయంగా ఆసుపత్రికి వెళ్లారు. మొగిలి ఆరోగ్యం గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సౌకర్యాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులకు సూచించారు. అంతేకాక, అవసరమైనప్పుడు వైద్య సేవలతో పాటు అన్ని విధాల సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, మొగిలి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. మొగిలి త్వరగా కోలుకుని ప్రజాసేవలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. పరకాల ప్రాంత ప్రజలతో సుదీర్ఘంగా అనుబంధం కలిగిన మొగిలి అనారోగ్యం పట్ల స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చల్లా ధర్మారెడ్డి పరామర్శతో కుటుంబ సభ్యులు ధైర్యం పొందారు.

## వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ తీసుకున్న మహిళలకు వ్రాత పరీక్షలు



**నస్పూరు(జనంసాక్షి):** శ్రీరాంపూర్ కాలనీలోని సిఇఆర్ క్లబ్బులో,నస్పూర్ కాలనీలోని సేవా భవన్ లో సింగరేణి సేవా సమితి వారి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో టైలరింగ్,మగ్గంవర్క్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్,కంప్యూటర్ డిటిపి వంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ తీసుకున్న మహిళ అభ్యర్థులకు బుధవారం వ్రాత పరీక్షలు నిర్వహించడం జరిగింది.వృత్తి శిక్షణ తీసుకున్న మహిళలు 619 మందికి గాను 530 మంది వ్రాత పరీక్షలలో పాల్గొనడం జరిగింది .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమరాణ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో వృత్తి శిక్షణ కోర్సులను నేర్చుకొని పరీక్ష రాయడానికి వచ్చిన వారందరికీ శుభాభినందనలు తెలియజేశారు.నేర్చుకున్న కోర్సులలో వారి యొక్క నైపుణ్యం పరీక్షల ద్వారా తెలుస్తుందని,మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి ఉపయోగ పడుతాయని, అలాగే వారు ఉపాధి పొంది నలుగురికి ఉపాధి కల్పించాలని కోరారు.మహిళలు ఆసక్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా సేవా సమితి ద్వారా వివిధ కోర్సులను నేర్చుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ మురళి, సింగరేణి సేవా సమితి చీఫ్ కోఆర్డినేటర్ డిఎస్ శివకుమార్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి,శిక్షకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి ఉత్సవాలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** లింగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో కాళోజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళోజీ వేషధారణలో చిరంజీవి, బూర క్రాంతిలు వారి ఇంటర్వ్యూ చేసే వ్యక్తిగా ఇమ్మడి విగ్నేష్ విద్యార్థులను ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. కుమారి బూర మానస కాళోజీ ఏకపాత్రాభినయంతో అందరిని మంత్ర ముగ్ధులను చేసింది. విద్యార్థులు తెలంగాణ యాసలో రకరకాల కవితలు ఉపన్యాసాలు కాళోజి జీవిత విశేషాలతో కూడిన ఉపన్యాసాలతో తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్దుస్ సలీం, ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, సురేష్, రమణయ్య, పరమేశ్వర్, జయశ్రీ, వీరస్వామి, పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా విడుదల



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ అబ్దుల్ హై నూతన ఓటరు జాబితా విడుదల చేశారు. ఓటరు జాబితాలో అభ్యంతరాల నమోదుకు పంచాయతీ కార్యాలయ వద్ద ఓటరు జాబితాను ప్రదర్శించిన అనంతరం అభ్యంతరాలను నమోదు చేసుకొని మార్పులు, చేర్పుల అనంతరం నూతన ఓటరు జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బహుజనులు అధికారంలోకి రావడమే చాకలి ఐలమ్మకు ఇచ్చే ఘనమైన నివాళి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** బహుజనులు అధికారంలోకి రావడమే చాకలి ఐలమ్మకు ఇచ్చే ఘనమైన నివాళి అని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షుడు వైనాల మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ పోరాటా స్ఫూర్తిని ఆదర్శం తీసుకొని బీసీలంతా ఐక్యతగా పోరాడి రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైనాల వీరస్వామి, వెన్నెల రాజు,జయరావు, రాజారాం, దేవేందర్, మహేష్, సమ్మయ్య, సదయ్య, అశోక్, జంపయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# చలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** సెప్టెంబర్ 15న చలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయండి ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ, వేల్పుల గణేష్ మాదిగ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వికలాంగులు ఆసరా పెన్షన్ దారుల పెంపునకు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు సెప్టెంబర్ 15వ తారీకు రోజున తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి నద్దునూరి రఘు మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు పిలుపునివ్వడం జరిగినది. ఆత్మకూరు మండలం నాగయ్య పల్లె గ్రామంలో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అందులో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులు భాగస్వాములై ఈనెల 15న తలపెట్టిన తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాగయ్య పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాసి సూరయ్య మాదిగ, మండల సీనియర్ నాయకులు అర్సం స్వామి మాదిగ, డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ మాదిగ, వేరుపుల గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

## రాష్ట్ర ఈజీసి కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్



**మల్లూర్, సెప్టెంబర్ 10(జనం సాక్షి)** కృత్రిమ మేధస్సు ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) ను ఉపయోగించుకొని హోప్ ఏఐ ఆంటీ సూసైడ్ మెంటల్ హెల్త్ బాట్ అనే ఆప్ ను తెలంగాణ ఐటి హబ్ హైదరాబాదులో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు. ఈ యాప్ ప్రపంచంలోనే మొదటిదని ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి పూర్తి సహాయ సహకారాలు ఇస్తుందని, ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న వ్యక్తి పూర్తి మానసిక స్థితిని అర్థం చేసుకొని ఆత్మహత్య నిర్ణయాన్ని వాయిదా వేయడానికి అతని యొక్క సమస్యను పూర్తిగా వెన్నంటి ఉండి బాధితులతో మాట్లాడుతూ పరిష్కారం దిశగా ఈ యాప్ పని చేస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు రైతులు మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడి లకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని వారి సమస్యకు పరిష్కారాన్ని ఈ కృత్రిమ మేధస్సు యాప్ పనిచేస్తుందని ఈ యాప్ సమాజానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజీసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ భీమిని సారయ్య, మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగవెల్లి సంతోష్, భూక్య మోహన్, చుంచుల ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రాంత మహిళలకు వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**సింగరేణి ఉద్యోగి కుటుంబ సభ్యులకు సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రభావిత ప్రాంతాల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్స్ అందించబడును. భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబోయే వృత్తి విద్యా కోర్సులకు అర్హత కలిగిన మహిళల నుండి దరా?స్తులను సెప్టెంబర్ 25 లోపు ఏరియా పర్సనల్ విభాగంలో అందచేయాలని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా కోర్స్ వివరాలను తెలియజేశారు కంప్యూటర్ (డిటిపి) , మగ్గం వర్క్ , స్పోకెన్ ఇంగ్లీష్ , ఫోటోషాప్ , మల్టీ మీడియా జ్యూట్ బ్యాగ్ ఈ కోర్సులలో సింగరేణి ఉద్యోగి కుటుంబ సభ్యులకు, సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రభావిత గ్రామ మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంధి. ఆసక్తిగల మహిళలు ఎస్ఎస్సిమెమో ,ఆధార్ కార్డ్, ఉద్యోగి ఐడెంటి కార్డ్, పాస్ ఫోటో సైజ్ ఫోటోలు ,కుల ధృవీకరణ పత్రము పైవన్నీ రెండు కాపీలను తో పర్సనల్ మేనేజర్ కార్యాలను సంప్రదించండి.

# ఎల్లాయగూడెం గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

## ప్రకటించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** ఎల్లయగూడెం గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎల్లాయగూడెం గ్రామ అధ్యక్షులుగాభాషబోయిన రమేష్,గౌరవ అధ్యక్షులుగా జినుకల కనకమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగామంగిడి సాంబయ్య ,కర్రె కుమార స్వామిఉపాధ్యక్షులుగా మంచాల సారయ్య, పానుగంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎదురబోయిన భద్రయ్య, కార్యదర్శిగాబొమ్మెర కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా టేకుల బాబు, కోశాధికారిగాఅర్సాల సారయ్య, యూత్ ప్రెసిడెంట్ గా సౌరపు సాంబరాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాకర్రె కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు ఈర్య నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య బాస్కర్, మాజీ ఎంపిటిసి రమ బాయి మైబుసింగ్ రాథోడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్, 16 చింతల గ్రామ అధ్యక్షులు బాణోత్ రమేష్ నాయక్, బాషబోయిన భిక్షపతి, చిప్ప ఈశ్వర్, పానుగంటి యాకయ్య, గంధం బుచ్చిరాములు, వీరన్న, చక్ర పాణి, బొందయ్య, లక్ష్మి నర్సు, మహేందర్, జనార్ధన్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, నర్సయ్య, లచ్చులు, రవి, వంశీ, యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ మంచోజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



## మండల అధ్యక్షురాలుగా గంగిడి కవిత

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నూతన మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ నర్మేట యాదగిరి అధ్యక్షతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర రావు పాల్గొని మాట్లాడుతూ సంఘం బలోపేతం పై దిశ నిర్దేశం చేశారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్య వస్థలు రద్దుచేసి కామన్ విధానాన్ని కొనసాగించాలని వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని అవినీతి అక్రమార్కులకు వెంటనే శిక్ష అమలయ్యే విధంగా చట్టాలను రూపొం దించాలని వాటికోసం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ప్రతినిధులు పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చెన్నారావుపేట నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలిగా గంగిడి కవిత, ఉపాధ్యక్షులుగా కత్తి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మాదారపు శ్రీను, మండల కన్వీనర్ గా బండి పద్మ, మండల ముఖ్య సలహాదారులుగా ఓరుగంటి కట్టయ్య, మంజుల, చెన్నారావుపేట గ్రామ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్ లింగగిరి గ్రామ అధ్యక్షులు పాలకుర్తి వెంకన్న, ఖాదర్ పేట గ్రామ అధ్యక్షులు అరిగెల కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చిరంజీవి, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, కొమ్ముల దిలీప్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కారు స్వామి, నాయకులు సాదు నర్సింహారావు, బాబు, మర్రి మంజుల, కుసుమ ఆమని, మేకల సుధ, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం

**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 10(జనంసాక్షి).**జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ కమ్యూనిటీ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గౌడ జర్నలిస్టులను సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని అలాగే గౌడ జర్నలిస్టులు ఐక్యంగా ఉండి భవిష్యత్తు ఉద్యమాలలో ప్రత్యేకంగా పాల్గొని సంఘం లో భాగస్వాములు కావాలని రవిగౌడ్, శ్రీనివాస్ గౌడ్ లు పిలుపు నిచ్చారు. కార్యక్రమానంతరం గౌడ జర్నలిస్టులను సంఘ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టివిన్యూస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్, దేశిని మహేందర్ గౌడ్, మామిడి సంపత్ గౌడ్, గట్టు ప్రశాంత్ గౌడ్, దేశిని వినయ్ గౌడ్, మొదెం సారంగపాణి గౌడ్, నాగపూరి హరినాథ్ గౌడ్, కోలా కోటి గౌడ్, వేముల సతీష్ గౌడ్, కునూరు మహేందర్ గౌడ్ తో పాటు 15 మంది గౌడ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ కు నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పరకాల అమరధామంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు ఒంటేరు రామ్మూర్తి, మడికొండ శీను, చందుపట్ల రాఘవరెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, శంకర్, సుధాకర్ నరసింహా రాములు, రంజిత్ నరేష్, రామచందర్, రవి, సంతోష్, శంకర్, శివ, బండారి జైపాల్, రజక సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తికి చాకలి ఐలమ్మ నిదర్శనం




**గూడూరు,సెప్టెంబర్10(జనంసాక్షి):**తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీరనారి చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి,ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరశురాములు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆనాటి పెత్తందారి దొరలను ఎదిరించి, భూ పోరాటానికి నాంది పలికిన వీర వనితగా వర్ణిస్తూ,నా ప్రాణం పోయాకని ఈ పంట భూములను దక్కించుకోగల రని,దొరలను దిక్కరించి పోరాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.సాయిధ పోరాట స్ఫూర్తికి చాకలి ఐలమ్మ నిదర్శనమని,తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణికగా ఐలమ్మను అభివర్ణించారు. భూమికోసం భుక్తి కోసం ఆమె చేసిన తిరుగుబాటు ఆమె ప్రజావ్యతిరేక పాలనపై దండయాత్రకు సమానమని గుర్తు చేశారు. బహుజన చైతన్యానికి మహిళ ధీరత్వానికి ప్రతికగా నిలిచిన ఐలమ్మ పోరాటాలను త్యాగాలను భవితరాలకు అందించాలని ఉద్దేశంతోనే ముందుకు సాగారని అన్నారు.అనంతరం అధ్యాపకుల ఆధ్వర్యంలో శ్రీధర్ సింగ్ చాకలి ఐలమ్మకు నివాళులర్పించినారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని కొనియాడుతూ తెలంగాణ ప్రజలందరికీ ఆమె స్ఫూర్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారం కోసం పోరాడిన బీఎస్పీ పార్టీ పొన్నం బిక్షపతి గౌడ్

**టేకుమట్ల సెప్టెంబర్ 10 జనంసాక్షి**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఈసీ సమావేశం టేకుమట్ల మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యవర్ కాన్షిరాంఆలోచన విధానాన్ని వాళ్ళ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి మిషనరీ పని విధానంతో బహుజన సమాజ్ పార్టీ ని భూపాలపల్లి జిల్లాలో బలోపేతం చేస్తున్న ట్టు బిక్షపతి గౌడ్ అన్నారు స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్ అనేది కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ఆడుతున్న దొంగ నాటకాలను బహుజన సమాజం (బీసీ ఎస్సీ ఎస్టీ) మైనార్టీ సమాజం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ ఈసీ నెంబర్ సంగి రవి మాట్లాడుతూ పరమ పూజ్య డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 340 ప్రకారం బీసీలకు రాష్ట్రపతి ఆమోదం తో కాక కాలెల్కర్ మొదటి కమిషన్ విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో బీసీలు వెనుకబడి ఉన్నారు 56% బీసీలు ఉన్నారు అని చాలా స్పష్టంగా ఇచ్చిన రిపోర్ట్ ను తుంగలో తొక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ బిందేశ్వరిప్రసాద్ మండల్ కమిషన్ రిపోర్ట్ సామాజిక విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలు బీసీలు వెనుకబడి ఉన్నారని కమండల్ యాత్ర బిజెపి ఎల్ కె అద్వానీ నాయకత్వంలో బీసీలకు వచ్చిన హక్కులను అడ్డుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు దుయ్యబట్టారు ఈ సందర్భంగా కొయ్యడ దామోదర్ మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ పేరుమీద మూడు శాతం కూడా లేని అగ్రవర్ణ పేదలు 10 శాతం రిజర్వేషన్ తీసుకోవడం దుర్మార్గం 56శాతం ఉన్న బీసీ లకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అడ్డుకోవడం సిగ్గుచేటు బీసీల హక్కుల కోసం బీసీ రాజ్యాధికారం కోసం బహుజన్ సమాజ్ పార్టీ తప్ప ఏ పార్టీకిచిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ బచ్చుల రామసాప్వమి జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్ జిల్లా ఈసీ మెంబర్ కోడెపాక విజయ నియోజకవర్గ కార్యదర్శి పుల్యాల భగత్ రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళలు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మహిళలకు వ్యాపార సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికతపై అవగాహన కల్పించాలని, వ్యాపార విస్తరణకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ర్యాంప్, డిఆర్డిఓ, పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపార నైపుణ్య అవగహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం పెరగడం ద్వారా ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. స్వయం సహాయక మహిళలు తయారు చేయు వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ అవకాశాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ర్యాంపు, బూటు కల్పిస్తున్న అవగహన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుని మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. మహిళలకు వ్యాపార ప్రణాళికలు, డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక వనరుల వినియోగం, ప్రభుత్వ పథకాలపై అవగహన కల్పిస్తారని స్పష్టం చేశారు.మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాంపు కార్యక్రమంలో ఎంపికైన వారికి రుణాలు అందించి, వ్యాపారాల నిర్వహణకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. రుణాలు పొందుటట్లు ఏమైనా సమస్యలు ఉంటే ర్యాంపును సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ బాలకృష్ణ, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, వీ హబ్ డైరెక్టర్ జావిద్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించిన జిఎం

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి వార్షిక క్రీడా పోటీలను ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని,సింగరేణి యాజమాన్యం ఖర్చుకు వెనుకాడకుండా అన్ని ఏరియాల ఉద్యోగ క్రీడలను ఏర్పాటుచేయడం జరిగిందని, ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని,పోటీలలో పాల్గొనడానికి శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు ఏరియా లెవల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, కంపెనీ లెవెల్ లో,కోల్ ఇండియా లెవెల్ లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించాలని కోరారు .అనంతరం వాలీబాల్ క్రీడాకారులతో జిఎం ఆటలలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, డీజీఎం అనిల్ కుమార్,స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాల్ సృజన్,స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నర్సయ్య, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్,వాలీబాల్ కెప్టెన్ చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితో యువత ప్రజా పోరాటాలు చేయాలి

# గ్రామ గ్రామాన చాకలి ఐలమ్మ వర్ధంతి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 10 ( జనం సాక్షి ) :**ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేటి యువత ప్రజా పోరా టాలు చేయాలని స్టేషన్ ఘన్పూర్ రజక సంఘం నాయకులు పొన్న శ్రీనివాస్, పొన్న రవి అన్నారు. వీర నారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో ఘనపురం రజక సంఘం నాయకులు పొన్న శ్రీనివాస్, పొన్న రవి,పొన్న బిక్షపతి, రమేష్ టెంట్, ఉపేందర్, సత్యనారాయణ,రాజశేఖర్, మధు, శేఖర్, మచ్చ బిక్షపతి, రమేష్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుర్ర ఉప్పలయ్య, రమేష్, చిలుముల్ల భాస్కర్, మునిగే నరసింహులు, పొలసు పద్మాకర్, నెలమంచ వెంకట్ రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ 45వ వర్ధంతి సందర్భంగా తాటికొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్కెనపల్లి అంజయ్య,అక్కెన పెల్లి సత్తయ్య,అక్కేనపల్లి డ్రైవర్ వెంకటయ్య, యాదగిరి, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్బంగా ఐలమ్మ కి బుధవారం సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ ఘనంగానివాళులు అర్పించా రు .ఈ కార్యక్రమంలో సీపిఎం గ్రామ కార్యదర్శి పోలు సంపత్, గద్ద కుమార్, సాదం శ్రీనివాస్, నారబోయిన బిక్షపతి, ముడిక బీమయ్య, సాదం రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**సమాజంలో అన్యాయం, అణచి వేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె స్ఫూర్తి దాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి గన్నారపు అఖిల్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి రాతపూర్వకంగా బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా అతను మాట్లాడుతూ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న లను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు మూడు సంవత్సరాల క్రితం వచ్చిన అసత్య ఆరోపణల పేపర్ క్లిప్పింగ్ లను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ మనోభావాలు దెబ్బ తినేలా వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న గద్దల సురేష్, చల్ల ప్రవీణ్ రెడ్డి లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో ఆధారాలున్న అంశములను మాత్రమే పోస్ట్ చెయ్యాలే కానీ వ్యక్తిగత మనోభావాలు దెబ్బతినేలా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మరోసారి వ్యక్తిగత అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లయితే భౌతికంగా ఎదుర్కొం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికల ఓటర్ లిస్టుల ఫైనల్ పబ్లికేషన్

**– చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** త్వరలో జరగనున్న జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్టులు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఫైనల్ పబ్లికేషన్ చేసినట్లు ఎంపీడీవో నల్ల శ్రీవాణి తెలిపారు. బుధవారం మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డుల పై ఫైనల్ పబ్లికేషన్ లిస్టులను అంటించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు అవినాష్, పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ఆత్మకూర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో బుధవారం రోజున చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. గ్రామ బస్టాండ్ సెంటర్లో ఉన్న రైతు వేదిక వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. భూమికోసం భుక్తి కోసం ,వెట్టి చాకిరి విముక్తి కోసం ,పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ రజాకార్లను ఎదిరించిన ధీరశాలి ,అని తెలంగాణ రైతంగం కోసం ఎన్నో పోరాటాలు చేసిందని తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిందని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దురిశెట్టి రాంబాబు ,శనిగరపు వీరన్న,కొత్తపెల్లి సారంగం ,పరికరాల సారంగం , రజక సంఘం యూత్ జిల్లా కార్యదర్శి దురుశెట్టి శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అర్షం మధుకర్ ,డాక్టర్ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ రైతులకు ఎరువుల కొరత



**ఖానాపూర్, సెప్టెంబర్10(జనంసాక్షి):** రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఖానాపూర్‌లో యూరియా ఎరువుల సరఫరా ఆలస్యంగా జరుగుతోంది. నాలుగు రోజుల తర్వాత ఒక్క ట్రిప్ మాత్రమే వచ్చినా, అందులో కేవలం 400 బ్యాగులు మాత్రమే రైతుల కోసం అందుబాటులో ఉంచారు. అయితే ఈ పరిమిత సరఫరా రైతుల అవసరాలకు ఏమాత్రం సరిపోక, ఉదయం నుంచే రైతులు లైన్లలో పదికాపులు కాచుకొని నిలబడాల్సి వస్తోంది. వర్షాలు విస్తారంగా కురవడంతో పంటలు సాగు దశలో ఉండగా, ఎరువుల కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. రైతులు మాట్లాడుతూ %-% "ప్రతి ట్రిప్‌లో సరిపడా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలి. లేకుంటే పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది" అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు ఉధృతం చేయాలి

- **సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్**



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సభ ఎండి దావూద్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బండారు రవికుమార్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ విసునూరు రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో పని చేసిందని ఐలమ్మ భూమిని విసునూరు దేశ్ ముఖ్ రమచంద్రారెడ్డి ఐలమ్మను భూమిని దున్నకుండా పంటను కొయ్యనీయకుండా అడ్డుకున్నాడని దానికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ఆనాడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, ఏసి రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి నాయకత్వాన ఐలమ్మ పంటను ఐలమ్మకు అప్పజెప్పడం జరిగిందని తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని పేర్కొన్నారు. ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాలు ప్రజలకు పంచి 3000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అమరులయ్యారని ఇలాంటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లిముల పోరాటంగా వక్రీకరించి ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డదని సాయుధ పోరాట చరిత్రను నేడు బిజెపి వక్రీకరిస్తే చరిత్ర మాసిపోదని ఇది కమ్యూనిస్టుల పోరాటమని ఆస్ఫూర్తితో నేడు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భూపోరాటాలను ఉధృతం చేయడమే చాకలి ఐలమ్మకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. నివాళి అంటే ఆమె చేసిన పోరాటాన్ని పునికిపుచ్చుకొని జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడమే తమకు తెలిపే నిజమైన నివాళులని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, కొప్పుల రఘుపతి, గ్యానం వాసు, రత్నం రాజేందర్, గొంది రాజేష్, గుగ్గిల దేవయ్య, ఎల్పి ముత్యాలు, రవి, దుగ్గి చిరంజీవి, రత్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరం ఒకటైదాం... ఆలయాన్ని నిర్మిద్దాం

- **హనుమాన్ ఆలయం నిర్మాణానికి నూతన కమిటీ ఏర్పాటు..**
- **దాతలు సహకరించాలని గిరిజనుల వేడుకోలు..**



**కడెం సెప్టెంబర్ 10(జనంసాక్షి):** కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామానికి సంబంధించినటువంటి లంబడి తండా గ్రామం ఏర్పడి ఏళ్లు గడుస్తుంది. హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ, ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్న గిరిజనం గ్రామంలో ఏ ఒక్క ఆలయం లేకపోవడంతో ఎలాగైనా నూతనంగా హనుమాన్ ఆలయం నిర్మించాలని కంకణం కట్టుకున్నారు. అయినప్పటికీ నిర్మాణం కోసం విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులతో ముందుకు సాగలేకపోయారు. ఈ విషయం తెలుసుకున్న హనుమాన్ సేవా సమితి కన్వీనర్ బుర్ర రమేష్ గౌడ్ బుధవారం రోజున స్థానిక పండితులు రేవంత్ శర్మ, గౌతమ్ శాస్త్రి హనుమాన్ కమిటీ సభ్యులు కొమురయ్య కలిసి తండావాసుల్ని ఏకం చేసి హనుమాన్ ఆలయం ఆవశ్యకతను గురించి గిరిజనులు చైతన్యపరిచారు. మనం ఆలయ నిర్మాణం కోసం ముందు అడిగేస్తే ఆ స్వామియే వెన్నుండి మనల్ని ముందుకు నడిపిస్తూ ఉంటాడని వివరించి ధైర్యం చెప్పారు. స్పందించిన తండావాసులు హనుమాన్ ఆలయం నిర్మాణానికి మళ్లీ నడుంబిగించి సిద్ధమయ్యారు. వెంటనే నూతన కమిటీని ఏర్పాటు చేసి, ఆలయ నిర్మాణం కోసం స్థలసేకరణ చేశారు. అక్కడికి వచ్చిన వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఎలాగైనా ఆలయం నిర్మాణం చేపట్టడానికి మా వంతుగా మరియు చుట్టుపక్కల గ్రామాలలో కొంత డబ్బు మేము జమ చేస్తామని, అలాగే మా తండా హనుమాన్ ఆలయం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని గిరిజనులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ తో పాటు అర్చకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కానూరి సతీష్, తండావాసులు గ్రామస్తులు ఉన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ రసూల్**



**గూడూరు,సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మైనారిటీ సెల్ మానుకోట జిల్లా కార్యదర్శి ఎండీ రసూల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయని అన్నారు.ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడంలో తప్పు లేదని, ప్రభుత్వం పథకాలు ఫ్రీ బస్సు, 500రూ.,లకే గ్యాస్ సబ్సిడీ, రైతు బందు,రైతు బీమా,వడ్ల బోనస్,రైతులకు రుణమాఫీ, గురుకులాల్లో,రేషన్ షాపులల్లో సన్న బియ్యం,200యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, వంటి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజల ఆశీస్సులు తీసుకోవాలని కోరారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పార్టీ ప్రతిష్టకు ఇప్పటి నుండే కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలనీ అయన పేర్కొన్నారు.

## వ్యక్తి మృతి

**లకెట్టిపేట, సెప్టెంబరు 10 (జనంసాక్షి):** లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మురిమడుగుల మల్లయ్య అనే 58సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. మృతుడు డయాలసిస్ పెసెంట్. నిన్న సాయంత్రం కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లి ఇంటికి వచ్చి కుర్తిలో కూర్చొని ఉండగా నొట్లొనుంది నూరుగులు రావడంతో లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి చనిపో యాడు. మృతుడు పాము కాటుతో చనిపోయాడా లేక అనారోగ్యంతో చనిపోయాడా విచారణ జరిపి చర్య తీసుకోగలరని మృతుని కొడుకు అరుణ్ పిర్యాదు మేరకు కేసు ఎస్సై-2 రామయ్య చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందనీ .తేలిపారు .

## ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన వీరనారి ఐలమ్మ

- **ఇంచార్జ్ ఎంపీడీఓ రాంమూర్తి**

**మల్హర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం,తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ తనదైన శైలిలో ధీరత్వాన్ని చాటిన వీరనారి చాకలి ఐలమ్మ అని మల్హర్ రావు మండల ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లకు ఎదురేగి దైర్యంగా పోరాడి భూములు ఆక్రమించేందుకు వచ్చిన దోపిడీ దార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఐలమ్మ సాహసం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని ఆమే పోరాటమే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ మున్సిపాలిటీలోని రజక సంఘం కార్యాలయ స్థలంలో రజక సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్, కార్యదర్శి పుట్టపాక తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు రాగళ్ల రాజయ్య, నగునూరు సారయ్య లు పాల్గొనగా చాకలి(చిట్యాల) ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే 18 రాష్ట్రాలలో, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులను ఎస్సి జాబితాలో ఉన్నారని,కావున తెలంగాణలోని రజకులని ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ చేసుకున్న రజక సొసైటీలకి ఒకదానికి రూ. 30 లక్షల చొప్పున సబ్సిడీ రుణాలు ఖాతాల్లో జమ చేయాలన్నారు. 55 సంవత్సరాల నిండిన రజకులకు రూ.4000 పెన్షన్ మంజూరు చేయాలని, రాష్ట్రంలోని రజకుల జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. మేజర్ గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీ,మండల,జిల్లా కేంద్రాలలో రజక సంక్షేమ భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. రజక ఫెడరేషన్ కు పాలకమండలి ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆయా సందర్భాల్లో రజకుల పై జరుగుతున్న దాడులను అరికట్టుటకు,సాంఘిక భద్రతా చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే ఉన్నటువంటి రజక వృత్తి దారుల దోబీగాట్లను పరిరక్షించి,మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రస్తుతం కొనసాగిస్తున్న 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ని 500 యూనిట్లకి పెంచాలని కోరారు. ట్యాంక్ బండ్ పై వీర వనిత ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి,జనగామ జిల్లాకి ఐయిలమ్మ పేరు పెట్టాలని అన్నారు. విద్యా,వైద్యం, ఉపాధి,బడ్జెట్ కేటాయింపులు,స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు,రజకులకు తగువిధంగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలో రజక భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నేదునూరు మహేష్, మండల ఉపాధ్యక్షులు కొండపాక శ్రీనివాస్,నస్పూర్ కాలనీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,బూసరాజు నాగేందర్, నగునూరి అనిల్ పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**– బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 10(జనంసాక్షి):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆమె వీరోచిత గాథను స్మరించుకున్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి తుల రవి మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో మహిళా శక్తి ప్రతీకగా నిలిచారు. భూస్వాముల దౌర్జన్యాలకు తలొగ్గకుండా రైతుల పక్షాన నిలబడి పోరాడారు. ఆమె త్యాగస్ఫూర్తి, ధైర్యసాహసాలు ఇవాళ్టి తరానికి గొప్ప స్ఫూర్తి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు గర్వకారణం" అని తెలిపారు. అలాగే ఆయన ఐలమ్మ చరిత్రను విద్యార్థులకు పరిచయం చేయాలని, పాఠశాలల్లో ఆమె వీరోచిత పోరాటాలను ప్రత్యేక వ్యాసాల రూపంలో బోధించాలని సూచించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నంగా నిలిచారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమం లో రజక సంఘ నాయకులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, బీసీ సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఐలమ్మను స్ఫూర్తి ప్రదాతగా స్మరించుకోవాలని, ఆమె ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మణికంట రజక సంఘం అధ్యక్షుడు మరియు చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి కమిటి అధ్యక్షుడు నగరపు రమేష్, మణికంట రజక సంఘం ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, మణికంట రజక సంఘం కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, సహాయ కార్యదర్శి గూడెళ్లి ఓదెలు, సలహాదారులు నేరెళ్ళ శంకర్, మరియు జాలిగం శ్రీనివాస్, ఎన్ హెచ్ ఆర్ సి అధ్యక్షుడు మోగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు సారంగపాణి బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, కుమారస్వామి, ప్రతాప్, నాల్గోవ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 13 న జరగే జాతీయ లోక్ అదాలత్ ను

### సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** 13 న జరగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకుని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

## పోస్టర్ల ఆవిష్కరణ

**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. బుధవారం ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు గుగ్గిల్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఫోటో టెక్ మరియు ఎడిట్ పాయింట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎక్స్పో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల కోశాధికారి జంజీరాల రాజేష్, కుటుంబ భరోసా ఇంచార్జి ఎలిగేటి మల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది నరసయ్య లతోపాటు భూసారపు శేఖర్, మణికంఠ, వెంకటేష్, పాల్గొన్నారు.



## యాజమానిపై దాడి చేసిన పెంపుడు శునకం

**కడెం సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** కడెం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో సొంత యజమాని పైనే పెంపుడు శునకం తీవ్రంగా దాడి చేసి అనారోగ్య రీత్యా యజమాని హాస్పిటల్ పలు చేసిన ఘటన మండలంలోని అంబారిపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం... మండలంలోని అంబారిపేట్ గ్రామానికి చెందిన కస్తూరి గంగన్న అనే వ్యక్తి గ్రామంలో నూతనంగా చికెన్ సెంటర్ ప్రారంభించి నడిపిస్తున్నాడు. బుధవారం రోజున ఉదయం నుండి తన పెంపుడు కుక్క విచిత్రంగా ప్రవర్తిస్తూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల ప్రాంతంలో అతనిపై దాడి చేసి అతని రక్తపు మడుగులో ఈడ్చి కెళుతుండడంతో అది గమనించిన గ్రామస్తులు శునకం దాడి నుండి అతని కాపాడారు. గయలతో ఉన్న అతనిని నిర్మల్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ నందు చేర్పిపించి చికిత్స చేయించడంతో యజమానికి ఎలాంటి ప్రాణాపాయం లేదంటు డాక్టర్లు చెప్పారని గ్రామస్తులు అన్నారు . ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... కుక్కలు పెంచుకుంటున్న యాజమాన్యం ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తగా ఉండాలని వాటి తీరు ప్రవర్తన చూసి వాటికి తగ్గట్టుగా మనం మెదలాలని అన్నారు. అలాగే వీధి కుక్కల దాడులు కూడా రోజు రోజుకి జనాలపై దాడులు పెరగడంతో వాటిని అరకట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉందని వారి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో కుక్కల బెడద నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రమేష్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శివుని పెల్లి ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెచ్ఎం గా పనిచేస్తున్న రమేష్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం జరిగింది. జనగామ జిల్లాకేంద్రంలో బుధవారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్, డిఇఓ పింకేష్ కుమార్ మీదుగా శివునిపెల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం రమేష్ కు అవార్డు అందజే శారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తానుచేస్తున్న సేవలనుగుర్తించి అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. తనకి అవార్డు అందజేసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్,డీఈవో పింకేష్ కుమార్, జిల్లా, మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజే శారు.

## వీరనారి చిట్యాల ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తి..

**• సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్...**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఉప్పరపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు. దొరగాడి గుండెలపై సింహ స్వప్నమై గర్జించిన విప్లవ మూర్తి మహిళా చైతన్య స్ఫూర్తి నిరంతరం మార్పు కోసం పని చేసి తెలంగాణ ప్రజలకు ఆదర్శమైన వ్యక్తి ఒక ఉన్నతమైన ఆశయాల కోసం ఉద్యమిస్తున్న ఎంతోమందికి ప్రేరణగా చాకలి ఐలమ్మ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్, కుక్కల రాజు, బోయిని నాగరాజు, గుళ్ళపల్లి స్వామి, కుక్కల రాజు, పెరుమళ్ళ మల్లారెడ్డి, గుళ్ళపల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** చాకలి ఐలమ్మ 40 వర్ధంతి వేడుకలను చెన్నారావుపేట మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రజక కుల పెద్ద చాపర్తి రాజు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల పోరాట పటిమను ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీర వనిత, వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, ప్రధాన కార్యదర్శి బర్ల యాకయ్య, జల్లి కుల పెద్ద సంగెం గాంధీ, బొంత శ్రీను, మద్రి రమేష్, మద్రి మధుకర్, చీనూరి వెంకటనర్సు, ఆరెల్లి మల్లయ్య ,ఆరెల్లి కుమారస్వామి, పోలెపల్లి ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణం లోని సుభాష్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మినీ స్టేడియం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను బుధవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), పురపాలక సంఘ కార్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎల్ విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో జాప్యం చేయకూడదని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల వాటర్ లీకేజ్ ని పరిశీలించి వెంటనే ఆ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి. సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. మానస, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**ముధోల్, సెప్టెంబర్ 10(జనంసాక్షి):** రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం జిల్లా పర్యటన సందర్భంగా బాసర గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పూల మొక్క అందించి మంత్రిని ఆత్మీయంగా స్వాగతం పలికారు.భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి లు కూడా పూల మొక్కలు అందించి మంత్రిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం పోలీసులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య సలహాదారుడు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, మాజీ ఎమ్మెల్యే జీ. విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పట్ల జాలి చూపడమైన జోల పట్టడమైన జ్యోతక్క తోనే సాధ్యం

- భిక్షాటన మా యొక్క ఉద్దేశం కాదు
- ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే
- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 10(జనంసాక్షి):** పారిశుద్ధ్య కార్మికునికి ఐదు నెలలుగా జీతాలు రాక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి తెలిపారు. బుధవారం ములుగు మండలం లోని మాధవరావుపల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, సేకరించిన విరాళాలను 101116/- రూపాయలతో పాటు క్వింటన్నర బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ సఫాయి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి మైదం మహేష్ బలి అయ్యాడని దీనికి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని కోరారు. మైదం మహేష్ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని ఆమె విమర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియో సృష్టికి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని బడే నాగజ్యోతి ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టారని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వం ఘోర వైఫల్యం కప్పి పుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. మైదా మహేష్ కుటుంబానికి న్యాయం జరగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేపట్టి విరాళాలు సేకరించి, వారి కుటుంబానికి అందించామని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైదం మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పోరిక విజయరామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, గద్దం భద్రయ్య, జన్నారపు శ్రీనివాస్, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, ఇరుప విజయ, కొమురం సిద్ధు, కోడపాక మహేందర్, ఆరెపల్లి కిషన్, ఎండి నాజర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

**– మందమర్రి జీఎం రాధాకృష్ణ**



**కాసిపేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధకృష్ణ మొదటిసారి గా కాసిపేట 1 వ గని అండర్ గ్రౌండ్ లో పనులను పర్యవేక్షించారు. సంస్థ మొక్క లక్ష్యాలను, ఉత్పత్తి, ఉత్పాదకతలను, రక్షణతో కూడిన ఉత్పత్తి తీసి సంస్థ కు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగ స్వామ్యం అవ్వాలన్నారు. ఆలోచించి, ఓపికతో అనుభవము కలిగిన వారి సలహాలతో పని చేయాలని,మందమర్రి ఏరియాలో కాసిపేట 1 గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలన్నారు. గతంలో నేను కాసిపేట గనిలో పని చేసినప్పుడు ప్రతి ఒక్కరు సమిష్టి గా పని చేసి లక్ష్యాన్ని అందిగామించేవారమని, ఉత్పత్తి తీసుకురావడానికి అందరుకలసికట్టుగా పని చేశారన్నారు. క్రమశిక్షణకు కాసిపేట ఉద్యోగులు ప్రతీకగా నిలిచారన్నారు. సరైన పని ముట్లను ఉపయోగించి, నైపుణ్యత తో పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి హెల్మెట్ పెట్టుకునిరావాలని, గనిలో రక్షణలో పని చేయాలని, అప్పుడే అందరు సంతోషంగా ఉండడం వల్ల ఆర్థికంగా కూడా బలంగా ఉంటామన్నారు. మందమర్రి గ్రూపు ఏజెంట్ డి. రాంబాబు మాట్లాడుతూ సంస్థ ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడానికి అందరం కృషి చేయాలన్నారు. మేనేజర్ డి.సతీష్ మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాసిపేట సేఫ్టీ అధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, అండర్ మేనేజర్ హిమాలయ, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషాన్, సర్వేయర్ ప్రభాకర్, ఖాన్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలి: సిపిఎం



**మంగపేట సెప్టెంబర్ 10(జనంసాక్షి):** చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తమ తమ వర్గాల హక్కుల కోసం పోరాడాలని సిపిఎం పార్టీ నాయకులు ఎన్ఎస్ ప్రసాద్, ఎల్పి ముత్యాలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నీ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల సినియర్ నాయకులు ఎన్ ఎస్ ప్రసాద్, ఎల్పి ముత్యాలు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని, నిజాం జవాబుల నిరంకుశ పాలనలో వారి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ సాయుధ పోరాటంలో నడుంబిగించింది. తనతో పాటు ప్రజలు పండించిన పంటను కాపాడుకునేందుకు దేశముఖ్ గుండాలను ఎదిరిస్తూ ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకుల అండతో పంటలను కాపాడుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గ్రామ గ్రామాల్లో చైతన్యాన్ని రగిలించి పోరాట స్ఫూర్తిని పెంపొందించి కీర్తి బావుటగా నిలిచిందని వారన్నారు. ఆమె స్ఫూర్తితో అన్ని వర్గాలు తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం చిరంజీవి. మండల రజక సంఘం నాయకులు నూతలకం ఆటో సంఘం నాయకులు యర్రయ్య, లక్ష్మి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి ఒకరి మృతి



**మహా ముత్తారం సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** గడ్డి మందు తాగి ఒకరు మృతి చెందారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 08-09-2025 నా మహాముత్తారం గ్రామానికి చెందిన కావటి దేవేందర్ వయస్సు( 33) సం.లు మద్యానికి బానిసై జీవిత పై విరక్తి చెంది, ఇంట్లో గడ్డి మందు త్రాగగా కుటుంబ సభ్యులు భూపాలపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తెలుసుకుని వెళ్లి చేర్పించగా, అప్పటి నుంచి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరి కుమార్తెలు ఉన్నారు.మృతుని భార్య కావటి ప్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెయ్యనైనది అని దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ డి, రాజయ్య తెలిపారు.

# ఏజెన్సీ మండలాల్లో విద్య నిర్వీర్యంఅవుతోంది

- విద్యా శాఖ అధికారికి మెమోరాండం అందజేసిన
- ఆదివాసీ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 10 (జనంసాక్షి):-** వాజేడు వెంకటాపురం ఏజెన్సీ మండలాల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది అని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు . వెంకటాపురం, వాజేడు మండలాల్లో విద్యార్థులు పదులు సంఖ్యలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు మాత్రం ఒక్కొక్కరే ఉన్నారు అని ఆయన అన్నారు..బుధవారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో జిల్లా విద్యా శాఖా అధికారి సిద్దార్థ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి 11 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి కానీ ముప్పై శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే ఉన్నాయి అని డిఈఓ సిద్దార్థ రెడ్డి కి వివరించారు . ఏకోపాధ్యాయ పాఠశాలలు కేవలం కేర్ టేకింగ్ స్కూల్స్ వలే నడుస్తున్నాయి అన్నారు . విద్యా బోధనా సరిగా జరగడం జరగడం లేదన్నారు . పాఠశాలకు ఒకే ఉపాధ్యాయుడు ఉండడం తో సమయం మొత్తం పిల్లలను కంట్రోల్ చేయడానికే సరిపోతున్నది అన్నారు . ప్రాథమిక ఉచిత నిర్భంద విద్య గిరిజన విద్యార్థులకు అందడం లేదన్నారు . 317 ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన కొందరు ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించడం లేదు. జిల్లా కేంద్రాల నుండి వందల కిలోమీటర్లు ప్రతి రోజూ ప్రయాణం చేసి పాఠశాలకు వస్తున్నారు. ఆ ప్రయాణంలో అలసిపోయిన ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రంగా బోధించలేక పోతున్నారు అని అందువల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలియజేసారు . విద్యా బోధనలో టి ఎల్ ఎం మెటీరియల్ ఉపయోగించడం లేదు. కుర్చీకి పరిమితమై పాఠాలు బోధిస్తూ ఉన్నారు అని విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు . తమ బిడ్డల క్వాలిటీ చదువుల కోసం పేద గిరిజన బిడ్డల బ్రతులను కాలరాస్తూ ఉన్నారు అని వినతిపత్రం లో పేర్కొనట్టు తెలిపారు. ప్రతి నెల వేల రూపాయల ఏజెన్సీ అలవెన్స్ లు తీసుకుంటూ జిల్లా కేంద్రాల నుండి వస్తున్నారు.ఎక్కువ సమయం సెల్ ఫోన్ తోనే గడుపుతున్నారు అని అన్నారు . పాఠశాల సమయాన్ని వృధా చేస్తున్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటేనే గిరిజన విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు . చదవడం రాయడం, చతుర్విద ప్రక్రియలు చేయలేక పోతున్నారు. ఐదో తరగతి విద్యార్థులు ఆంగ్లం చదవలేక పోతున్నారు అని పేర్కొన్నారు. వెంకటాపురం మండల పరిధిలో ఏకన్న గూడెం పాఠశాలలో (32) మొట్ల గూడెం12 బర్లగూడెం 27, శాంతి నగర్ 17 కోయబెస్తా గూడెం 13, యోగితానగర్17 ముత్తారం 37 వాజేడు మండలం లోని బిజినె పల్లి 17, మొరుమూరు 21 మొరుమూరు కాలని 22 అరుణాచలం పురం 20 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఈ పాఠశాలల్లో ఏకోపాధ్యాయులు పని చేస్తున్నారని అన్నారు. సగానికి పైగా ఉపాధ్యాయులు లేక డిప్యూటీషన్ మీద ఏకోపాధ్యాయులను పెట్టి పాఠశాలలు నడపడం దురదృష్టకరం అన్నారు . ఏజెన్సీ ప్రాంతంలో నిరక్ష రాష్యత, బడి ఈడు పిల్లల డ్రాపట్స్ బాలకార్మికులు అధికంగా అన్నారు అని ఏజెన్సీ ప్రాంతంలో కావాల్సిన మేరకు ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉన్నది అన్నారు . ఏజెన్సీ లో నిరక్ష రాష్యత లేకుండా చేయాలనీ కోరినారు. పెనుగోలు కాలని గ్రామం లో ఇరవై మంది విద్యార్థులు ఉన్నారని ఒక పాఠశాల మంజూరు చేయాలనీ కోరినట్లు నర్సింహా మూర్తి తెలిపారు. పాయం అజయ్, ఉయిక మహేష్, బొగ్గుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు...

## గ్రామ పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా ఎంపికైన గ్రామ పాలన అధికారులకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పాలన అధికారులకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్లస్టర్ల వారీగా బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారులు పారదర్శకత పాటిస్తూ, జవాబుదారీతనంగా ఉంటూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించి, గ్రామీణాభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 107 మంది జిపిఓలు ఎంపిక కాగా, 100 మంది కౌన్సిలింగ్ కు హాజరయ్యారని, 12 మండలాల పరిధిలో క్లస్టర్ల వారిగా అభ్యర్థులు ఇచ్చిన ఐచ్చిక మేరకు ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి క్లస్టర్ కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మురళీధర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎంపీడీవో రత్నాకర్ రావు



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రత్నాకర్ రావు సూచించారు. బుధవారం మండలంలోని బాదన కుర్తి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల తో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని మండల స్థా యిలో రెండవసారి నిర్వహి స్తునామన్నారు. రానున్న 30 రోజుల గడువులోగా ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు స్లాబులు వేసుకోవాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు తప్పనిసరిగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి సుధీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు



**ఖానాపురం , సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామంలో రైతులు యూరియా వస్తుందని తెలుసుకొని రైతులందరూ అర్ధరాత్రి సమయం గోదాముల వద్ద ఎదురు చూస్తున్నారు బుధరావుపేట గ్రామంలో అన్నదాతలు యూరియా కొనుగోలు కోసం రాత్రి నుండి బారులు తీరి వరుసలో నిరసన యూరియా బస్తాలు తీసుకోవడానికి పడి కాపులు కాస్తున్నారు. గోదాముల వద్ద 800 మంది రైతులు వేచి ఉన్నారు. వ్యవసాయశాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు గోదాముల వద్దకు రాకపోయినా రైతులు వేచి చూసి విసుగొచ్చి యూరియా రాలేదని ప్రభుత్వం పైన అక్కసు వెళ్ళబుచుతూ వెనుదిరిగారు. యూరియా ఎప్పుడు వస్తుందో తెలవదు వచ్చిన దానిని ఎవరికి ఇస్తారు ఎప్పుడు ఇస్తారు అనే సమాచారం లేకుండా రైతులను అయో మయానికి గురి చేస్తున్నారు. పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారుల పైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారుల పైన పై అధికారులు చర్యలు తీసుకొని రైతులకు యూరియా ఎప్పుడు వస్తుందో సరైన సమాచారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## చెల్పూర్‌లో భారీగా గుట్కా అంబర్ ల పట్టివేత



**గణపురం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) :** గణపురం మండలంలోని చె ల్పూర్ గ్రామంలో బుధవారం భారీగా గుట్కా అంబర్ ప్యాకెట్లను భూపాలపల్లి సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. లక్షల విలువ చేసే అంబర్ ప్యాకెట్లను గణపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిసిఎస్ పోలీసులు పట్టుకున్న అంబర్ గుట్కా ప్యాకెట్ల విలువను అంచనా వేసి కేసు నమోదు చేయనున్నట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**టేకుమట్ల సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** టేకుమట్ల మండల కేంద్రంలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ ఆమె చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ వీరనారి సాకలి ఐలమ్మ ఆమె చేసిన పోరాటమే ఈరోజు రజక సంఘానికి గుర్తింపు వచ్చిందని దొరలను పెత్తందారులను ఎదిరించి రజాకార్లతో పోరాడి వీరమరణం పొందిన సాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలోచెలకాని శంకర్ వైనాల రవీందర్ సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారప ల్లిమల్లేష్ ఎంఆర్‌పిఎస్‌టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ నిమ్మల స్వామి బోనగిరి తిరుపతి జంగపల్లి సారయ్య జంగపల్లి సదయ్య జంగపల్లి అనిల్ జంగపల్లి సమ్మయ్య జంగపల్లి రవీందర్ నిమ్మల బాలయ్య శ్రీనివాసు రాచర్ల తిరుపతి రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శాంతి వనం చూసి మురిసిపోయిన నేషనల్ స్టేట్ కోఆర్డినేటర్




**నర్సంపేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణం లోని "శాం తి వనం" లో రిసోర్స్ సెంటర్ యునైటెడ్ నేషన్స్ స్టేట్ కోఆర్డినేటర్ "యే సు పాదం" బుధవారం సందర్శించారు. జాతీ య యూనేస్కో ఉపా ధ్యక్షు లు, వన ప్రేమి "గోకా రామస్వామి" శాలువా తో ఘనంగా సన్మా నించా రు.ఈ కార్యక్రమం లో స్టేట్ కోఆర్డినేటర్ ధర్మపురి రాజగో వింద్, అడ్వైసర్ మెంబర్ అంకం చక్రపాణి పాల్గొన్నారు. శాంతి వనంలోని మొక్కలు, చెట్లను చూసి వారు ఎంతో మురిసిపోయి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. జిల్లాకు ఒక్కరైనా శాంతి వనాలు ఏర్పాటు చేసి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేట్లు గా కృషి చేయాలని కోరినారు.ఆక్సిజన్ అందించే మొక్కలు, వృక్షాలను సమాజంలోని ప్రతీ ఒక్కరూ కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. తెలిపారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

డీవైఎస్ఓ రఘు, ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య,



**గణపుర,సెప్టెంబర్ 10(జనంసాక్షి):** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య, డీవైఎస్ఓ చిర్ర రఘు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పీడీ కోసరి సరిత ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14-17 వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంఈవో ఉప్పలయ్య, డీవైఎస్ఓ రఘు, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ జయపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో అవకాశాలు సాధించాలని రఘు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడలు దోహదపడతాయని మాజీ ఎంపీటీసి మోటపోతుల శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు. పీడీ కోసరి సరితను హెచ్ఎం దేసు సతీష్ కుమార్ అభినందించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అంద జేశారు. విద్యార్థులకు భోజన కల్పించారు. క్రీడలు ప్రశాంతంగా జరిగాయి.

## ఆర్టీఏ అధికారుల వాహన తనిఖీలు

**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంతో పాటు పరిసరాలలోని ప్రధాన దారులలో ఆర్టీఏ అధికారులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేని, రోడ్డు నిబంధనలు పాటించని, రోడ్డు టాక్స్ చెల్లించని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే వాహన యజమానులు, వాహన చోదకులు రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ప్రతి వాహన చోదకునికి లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్, రోడ్డు టాక్స్, ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ వాహన తనిఖీలలో ఎంవిఐ మహేందర్, ఏఎంవిఐ ముర్తుజా అలీ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం,సెప్టెంబర్ 10 (జనం సాక్షి ): గణపురం మండలంలోని కుందూరు పల్లె గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శెట్టి మధు ప్రమాదవశాత్తు చనిపోగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి ఇంటికి వెళ్లి శెట్టి మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా సుమన్ తండ్రి బుచ్చి రాములు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయనవెంట గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమోతె కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు తోట మానస-శ్రీనివాస్, పెంచాల రవీందర్, గాజర్ల చింటూ, హాఫిజ్,వాజిత్, గౌతమ్ తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాలు ఉపయోగపడతాయి

**అడిషనల్ డిఆర్డిఓ రేణుక దేవి**



నల్లబెల్లి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి): మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాలు ఉపయోగపడతాయని అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మదర్ థెరిసా మండల సమైక్య కార్యాలయంలో నెలవారి కార్యవర్గ సమావేశాన్ని అధ్యక్షురాలు జంగిలి మమత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ డిఆర్డిఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించి వారిని ఆర్థికంగా ఎదగడానికి సహకరించాలన్నారు. క్రమం తప్పకుండా సంఘాల సమావేశాలను నిర్వహించుకోవాలన్నారు. కిస్తీలు, వడ్డీలను ప్రతినెల కట్టాలని తెలియజేశారు. ఇచ్చిన అప్పులను వసూలు చేయడం, బుక్కులలో రాసుకోవడం లాంటివి క్రమం తప్పకుండా చెయ్యాలని అన్నారు. మహిళా సంఘాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని వాటిని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం దాసు, బివిల్ ఎపియం రాజు, ఏపీఎం సుధాకర్, ఎమ్మెస్ కార్యదర్శి స్వప్న, కోశాధికారి మౌనిక, సీసీలు యాకూబ్, సాంబయ్య, వెంకట్ పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన

● **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



లక్సెట్టిపేట, సెప్టెంబరు 10 (జనం సాక్షి) : 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 17న జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి): ఈ నెల 17న జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకారం సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని సంఘం జిల్లా ఎన్నికల అధికారి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకార సంఘం ఉత్తర్వుల మేరకు ఎన్నికలు నిర్వహించ ఎన్నికలు ఈ నెల 17వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఈ ఎన్నికల్లో మొత్తం 100 మంది సంఘం అధ్యక్షులు ఓటు హక్కు కలిగి ఉన్నారని, 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరుగుతుందని, ఈ ఎన్నికలు జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో నిర్వహించ బడతాయని ఆయన తెలిపారు.

# జ్యోతిబా పూలే బాలికలకు వైద్య పరీక్షలు




ఆత్మకూర్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి): బుధవారం రోజు మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఆత్మకూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం బృందం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ పుష్ప లీల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డా. కలీమ్ జిల్లేధి వంటగది పరిశు భ్రతను, శానిటేషన్ పరిసరాలను పరిశీలించారు. ఎం పి హెచ్ ఎస్ కె.సంపత్, ఎం పి హెచ్ ఎ ఎన్. ఎల్లమ్మ విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధుల పరీక్షలు నిర్వహించి అనారోగ్యంగా ఉన్నవారికి తగిన మందులు ఇచ్చి పాటించవలసిన జాగ్రత్తలు సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అదేవిధంగా బుధవారం రోజు ఉదయం పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల సమక్షంలో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.తన ప్రతిమకు పూల మాల వేసి సత్కరించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఒక వీర వనిత, తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన యోధురాలు సామాజిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి దొరలను,రజాకార్లను సైతం తిప్పికొట్టిన ధీరురాలు.తెలంగాణ ప్రభుత్వం 2022 సంవత్సరం నుండి తన జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.నిజామ్ ల కాలంలో దొరలు తన భూమిని అన్యాయంగా లాక్కుంటే తను ప్రాణాలకు తెగించి పోరాడి సాధించి ఎంతోమందికి స్ఫూర్తినిచిందని ప్రిన్సిపాల్ దామెర అనిత అన్నారు.

# ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

● **సింగపురం ఇమ్మానియేల్ రాజ్**



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 10 ( జనం సాక్షి ) : నియోజక వర్గంలోని ప్రతి కార్యకర్త కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు సింగపురం ఇమాన్యు ల్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపురం ఇమాన్యుల్ రాజు బుధవారం నియోజక వర్గంలోని ధర్మసాగర్ మండలం రాపకపల్లె గ్రామానికి చెందిన మృతులు ఇమ్మడి అనందయ్య, రఘునమ్మ ల చిత్రపటాలకు పూలమల వేసి నివాళులు అర్పించా రు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబా నికి కంటికి రెప్పల కాపాడుకుంటామని, మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ఇమ్మానియేల్ రాజ్ అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగారపు అమృత రావు తండ్రి గంగారపు ఆదాము అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ ధర్మసాగర్ మండల కేంద్రంలో వారి నివాసానికి వెళ్లి గంగారాపు ఆదాము చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులుఅర్పించారు.అనంతరం వారికుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగడ సానుభూతిని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వద్దూరి మౌనిక ,ధర్మసాగర్ మండల కోర్డినేటర్ కొత్తపల్లి భిక్షపతి ,మండల ఉపాధ్యక్షులు వక్కల రవి ,గ్రామశాఖ అధ్యక్షుడు కందుకూరి సుధాకర్,సీనియర్ నాయకులు అడిగొప్పుల మల్లేశం,కందుకూరి చిన్నన్న,కందుకూరి కర్ణాకర్,అడిగొప్పుల జనార్దన్, ఇమ్మడి సునీల్, వినోద్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రడపాక రాజ్ కుమార్, ఎంపిటీసీల ఫోరంమండలమాజీఅధ్యక్షుడు సింగపురం దయాకర్, చిల్పూర్ మండల బీసీ సెల్ నాయకులు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాల్మన్ రాజు , తాటికొండ సంపత్, ప్రతీష్,కర్రెల్లి రాజ్ కుమార్,శివరాజ్ తదితరు లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయికి జెడ్పీ హెచ్ఎస్ రామన్నగూడెం విద్యార్థులు ఎంపిక



ఏటూరునాగారం, సెప్టెంబర్ 10(జనంసాక్షి) : కళా ఉత్సవ్ -2025 కార్యక్రమం లో బుధవారం ములుగు జిల్లా కేంద్రం లో నిర్వహించిన గ్రూప్ డాన్స్ - ఫోక్ లో రామన్నగూడెం పాఠశాల విద్యార్థులు ఎన్ హర్షవర్ధన్, జి ఉమామహేష్, జి రిషిక్, కె సాయినాథ్, ఎం కార్తీక్ మరియు కె వరుణ్, సందేశ్ ల బృందం ప్రథమ స్థాయిలో నిలిచి రాష్ట్ర స్థాయి “ కళా ఉత్సవ్ -2025 “ కు ఎంపికైన్నారు. ఈ సందర్భంగా డాన్స్ నేర్పిన డాన్స్ మాస్టర్ కోడి వెంకటేశ్వర్లు ను, విద్యార్థులను పాఠశాల హెడ్ మాస్టర్ మరియు ఎంఇఒ ఏటూరునాగారం కొయ్యద మల్లయ్య శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

● **ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



బెల్లంపల్లి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఈ నెల 15వ తేదీలోపు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ , ఎం ఏ ఇంగ్లీష్, ఎంకాం కోర్సులను సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి కాను టీజీ సిపి గెట్-2025 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు. గత సంవత్సరం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975 లో సంప్రదించాలని కోరారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులు



ఏటూరునాగారం, సెప్టెంబర్ 10(జనంసాక్షి) : మండల కేంద్రం లోని వై జెంక్షన్ వద్ద ఘనంగా జరిగాయి, మండల, జిల్లా అధికారులు ఐటీడీఏ ఏపీవో, ఎమ్మార్వో, డిటి, ఆర్ ఐ, ఎంపీడీఓ, పోలీస్ శాఖ సీఐ, ఎస్ఐ, బీసీ వెల్ఫేర్ అధికారి, జీపీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు మండలం లోని రజకులు పాల్గొన్నారు. వీరనారి ఐలమ్మ పోరాట పటిమను గుర్తుచేసుకొని చిట్యాల ఐలమ్మ కు ఘనంగా నివాళులు అర్పించారు. వీరనారి ఐలమ్మ మెమోరియల్ ఫౌండేషన్ వారు కార్యక్రమం విజయవంతం చేసిన అధికారం యంత్రంగం కీ, రాజకీయ పార్టీ నాయకులకు, ప్రజా సంఘం నాయకులకు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారిక ఐలమ్మ వర్ధంతి విజయవంతం ఆగుటకు సహకరించిన వారికి ఐలమ్మ మెమోరియల్ ఫౌండేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.